




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026


## అసైన్డ్ భూముల అమ్మకానికి

# ప్రతిపాదనలు సిద్ధం!

- పరిశ్రమల పేరుతో వందల ఎకరాల విక్రయ యోచన
- 2012లో భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలాలు లేవు
- మాకు న్యాయం ముందు అమ్మకాలు తరువాత"
- అంటూ అసైన్డ్ రైతుల ఆవేదన



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో అసైన్డ్ భూముల అమ్మకానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నట్లు సమాచారం వెలుగులోకి రావడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. మునిదేవునిపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెం.92లో సుమారు 293 ఎకరాలు, మహ్మదాపూర్ శివారులో సర్వే నెం.22లో 321 ఎకరాలు, మల్కాపూర్ శివారులో సర్వే నెం.481లో 203 ఎకరాల్లో 10 ఎకరాలు టీజీఐఐసీ ద్వారా అమ్మకానికి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం

**పరిశ్రమల పేరిట విక్రయ యోచన**

పరిశ్రమల స్థాపన ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచడం, స్థానికులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఈ భూములను విక్రయించాలనే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే మునిదేవునిపల్లి శివారులో టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించినట్లు సమాచారం.

**అసైన్డ్ భూముల స్వభావం, వాటి కేటాయింపు**

నిబంధనలు, లబ్ధిదారుల హక్కులపై స్పష్టత లేకుండా అమ్మకాలు చేయడం సరైందా? అనే ప్రశ్నలు

మిగతా 2 లో..

## కౌంటింగ్ భారీ ఏర్పాట్లు

- 2 గంటల వరకు పూర్తి ఫలితాలు
- అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి నాగేందర్
- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై అభ్యర్థుల్లో ఉత్కంఠ
- సర్వేలను లెక్కచేయని పరిస్థితి



**చేర్యాల మేజర్ న్యూస్ .....**

చేర్యాల: మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు భారీ ఏర్పాట్లు చేసినట్లు అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్

మిగతా 2 లో..

## పోలీసు అధికారులను తిట్టడం లో

## బి ఆర్ ఎస్ నాయకులు పి.ఎచ్.డి చేశారు

- పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

పోలీసు అధికారులను తిట్టడంలో బిఆర్ఎస్ నాయకులను మించిన వారు లేరని, అధికారులను తిట్టడంలో బిఆర్ఎస్ నాయకులు పి.హెచ్.డి చేశారని జగ్గారెడ్డి అన్నారు. నిన్న సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఒక పోలింగ్ బూత్ దగ్గర అడ్డా అనే కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో..






## ప్రపంచానికి బుద్ధుని బోధనలే ఆదర్శం

- నటుడు గగన్ మాలిక్
- 3వ దమ్మయాత్రకు దిగ్వాల్ విద్యార్థులచే ఘన స్వాగతం
- బౌద్ధ బిక్షువులు శాంతి పాదయాత్ర

**జహీరాబాద్/కోహిర్, మేజర్ న్యూస్ :**

బుద్ధుడి శాంతి మార్గం, ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శమని ప్రముఖ సినీ నటుడు గగన్ మాలిక్ అన్నారు. కర్ణాటకలోని గుల్బర్గా నుంచి నాగార్జున సాగర్ వరకు కొనసాగుతున్న '3వ దమ్మయాత్ర' గురువారం సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వాల్, కవేలి గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ యాత్ర దిగ్వాల్‌కు



మిగతా 2 లో..

## కౌంటింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం

- ఉత్కంఠతతో ఎదురుచూస్తున్న అభ్యర్థులు
- నేడే తేలనున్న భవితవ్యం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కౌంటింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిషనర్లు సిహెచ్.తిరుపతి, వెంకటరామయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిన్నారం మున్సిపాలిటీలోని ఉన్నత పాఠశాల స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ లకు సంబంధించి మొదటి రౌండ్లో 14 టేబులు, రెండో రౌండ్ లో 6 టేబుల్ లో కౌంటింగ్ కొనసాగుతుందన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీలోని స్ట్రాంగ్ రూమ్ లలో 18 టేబుల్లు ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి ఇద్దరు అసిస్టెంట్లతో పాటు ఓ సూపర్వైజర్లు నియమించడం జరిగిందన్నారు. ఇప్పటికే కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో

మిగతా 2 లో..

## అసైన్డ్ భూముల అమ్మకానికి

# ప్రతిపాదనలు సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్పన్నమవుతున్నాయి. 2012 భూముల సేకరణడ నేటి వరకు హామీలు నెరవేర్చలేదా? తోగర్‌పల్లి శివారులోని సర్వే నెం. 418లో 43 ఎకరాల 15 గుంటల భూమిని 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సంగారెడ్డి పట్టణంలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం సేకరించింది. అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దకాలం పాటు ఆ ప్రక్రియను పూర్తి చేయకుండా ఉంచి, చివర్లో ఎఫ్‌సీఐ గోదాములు. స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు చేసింది.

2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రతిపాదనలను రద్దు చేసి, అదే భూమిని టీజీఐఐసీ ద్వారా ప్రైవేట్ పరిశ్రమకు విక్రయించింది. ప్రస్తుతం పరిశ్రమ పనులు కొనసాగుతున్నప్పటికీ, 2012లో భూములు ఇచ్చిన రైతులకు మాత్రం ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**"పరిశ్రమలకు నిబంధనలు లేవా?"**

రైతుల ప్రశ్నపరిశ్రమల ఏర్పాటుకు అడ్డంకులు లేకుండా అనుమతులు ఇస్తున్న ప్రభుత్వం, భూములు ఇచ్చిన రైతులకు మాత్రం హామీలు అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తోంది? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. "భూములు ఇచ్చినవారికి ముందుగా న్యాయం చేయాలి. తరువాతే ఇతర అవసరాలకు భూములు వినియోగించాలి" అని డిమాండ్ చేస్తున్నారు.

అసైన్డ్ రైతుల డిమాండ్లు

బహిరంగ మార్కెట్ ప్రకారం ఎకరాకు హస పరిహారం ఇవ్వాలి ప్రతి కుటుంబానికి కనీసం 600 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, పరిశ్రమలు ఏర్పాటు చేస్తే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అసైన్డ్ రైతులు కోరుతున్నారు. ఇందిరమ్మ కాలంలో జీవనోపాధి కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు తిరిగి తీసుకోవడం సరైంది కాదని వారు వాపోతున్నారు

**.ప్రభుత్వం స్పందిస్తుందా?**

మునిదేవునిపల్లి, మహ్మదాపూర్, తోగర్‌పల్లి శివార్లలోని అసైన్డ్ భూముల అమ్మకాలపై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. భూములు తీసుకునే ముందు పూర్వ లబ్ధిదారులకు న్యాయం చేయాలని, అవసరమైతేనే భూముల వినియోగంపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రపంచానికి బుద్ధుని బోధనలే ఆదర్శం





(మొదటి పేజీ తరువాయి..)

చేరుకోగానే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు బౌద్ధ భిక్షువులకు, యాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. యాత్ర పొడవున ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బుద్ధుడికి నీరాజనాలు అర్పించారు. భారతదేశంలో బౌద్ధాన్ని గుర్తించాలని, ఈ సందర్భంగా రామాయణ గాథలో రాముడిగా, పలు సినిమాల్లో హీరోగా గుర్తింపు పొందిన గగన్ మాలిక్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ దేశాలన్నీ బుద్ధుడి మార్గాన్ని అనుసరిస్తున్నాయని, కానీ బౌద్ధం పుట్టిన భారతదేశంలోనే మనం దానిని సరైన రీతిలో గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుద్ధుని శాంతి సందేశం విశ్వవ్యాప్తమైందని ఆయన కొనియాడారు. బౌద్ధ భిక్షువుల బోధనలు, బుద్ధ ధాతువుల సందర్శన అనంతరం యాత్ర ముందుకు సాగింది. ఈ నెల 18న హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ బుద్ధ విగ్రహం వద్దకు బౌద్ధ బిక్షువులు శాంతి పాదయాత్ర చేరుకుంటుందని తెలిపారు. మార్చి 1 నాగార్జున సాగర్ చేరుకుంటుందని 2న నాగార్జున కొండ మ్యూజియం సందర్శన, మార్చి 3: బుద్ధవనంలో ప్రత్యేక కార్యక్రమాలతో యాత్ర ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రాసొంగషాక్ కోవిదో, థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు, గగన్ మాలిక్ ఫౌండేషన్ సభ్యులు నాయకులు, నూతన సర్పంచ్ లు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కౌంటింగ్ భారీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

కమిషనర్ నాగేందర్ తెలిపారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేందర్ మాట్లాడుతూడ ఎన్నికల సామగ్రి, సిబ్బందికి, కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఉదయం 8 గంటలకు.. శనివారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు లెక్కించిన అనంతరం 1వ వార్డు నుంచి 7వ వార్డు వరకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తామని అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి నాగేందర్ తెలిపారు. వెంట వెంటనే ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. మొత్తం 7 టేబుల్స్, 2 రౌండ్లు, మొత్తం కౌంటింగ్ సిబ్బంది 36 మంది, పోలీస్ సిబ్బంది 120 మంది పాల్గొంటారని తెలిపారు. 12 వార్డుల ఫలితాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు పూర్తి ఫలితాలు వెలుపడుతాయని తెలిపారు. తీవ్ర ఉత్కంఠమున్సిపల్ ఎన్నికల ఫలితాలపై అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఫలితాలు ఎలా వస్తాయోనని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఎవరి ఓట్లు ఎటువైపు మళ్లాయోనని ఆందోళన చెందుతున్నారు. ఎగ్జిట్ పోల్స్ అభ్యర్థులకు అనుకూలంగా, ప్రతికూలంగా వచ్చినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోలేకపోతున్నారు. ఓటర్ నాడిని సర్వేలు పసి గట్టలేక పోయారని అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. దీంతో రేపు విలువడే ఫలితాలపై అభ్యర్థులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

## పోలీసు అధికారులను తిట్టడం లో బి ఆర్ ఎస్ నాయకులు పి.ఎచ్.డి చేశారు

(మొదటి పేజీ తరువాయి..)

నాయకుడిని ఒక సీఐ గల్లా పట్టి ఈడ్చుకొచ్చి, కొట్టినందుకు నా పార్టీ నాయకుడుని నేను రక్షించుకోవాలి కాబట్టి.. బూత్ కి వెళ్లి సీఐని తిట్టాల్సి వచ్చింది. ఆ బూత్ లో అపోజిషన్ అభ్యర్థికి మద్దతుగా ఆ సీఐ మా పార్టీ నాయకుడిని అవమానించడంతో నేను ఆ బూత్ దగ్గరికి వెళ్లాను. కావాలని లా అండ్ ఆర్డర్ దెబ్బతినేట్లు చేసిన సీఐని తిట్టడం జరిగింది. ఇది నేను పోలీస్ ఉన్నతాధికారులకు కంప్లైంట్ ఇవ్వొచ్చు. కానీ పది మందిలో మా పార్టీ నాయకుడికి ఆ సీఐ చేసిన అవమానం పోదు కదా? అందుకే నేను బూత్ దగ్గరకు పోవాల్సి వచ్చింది. ఎన్నికల నిబంధనలను ఆ సీఐ అయినా, నేనయినా ఉల్లంఘిస్తే అధికారులు దాని ప్రకారం చర్యలు తీసుకుంటారు. అది అందరం స్వాగతించాల్సిదే. న్యాయ స్థానంలో ఎవరిది తప్పు? ఎవరిది ఒప్పు అనేది తేలుతుంది. నేను ఈ సంఘటనను నిన్న సాయంత్రం అయిదు గంటలకే వదిలేశాను. నిన్న సంగారెడ్డిలో జరిగిన ఈ సంఘటనని కేటీఆర్, హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో.. జగ్గారెడ్డి అధికారుల మీద దాడి చేస్తున్నారని పదే పదే ప్రచారం చేస్తున్నారు. మరి నా గురించి ఇట్లా? గతంలో కేటీఆర్ ఒక పోలీసు అధికారిని లంజకొడుకు అని తిట్టిండు. హరీష్ రావు పోలీసులను తన్నిండు. తిట్టిండు. లంజకొడుకా అన్నడు. తెలంగాణ పోలీసులను పట్టుకొని ఆంధ్రోళ్లకు పుట్టారా అంటూ తిట్టాడు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందుగా.. కేటీఆర్, హరీష్ రావు తిట్టిన వాటికి సమాధానం చెప్పి, అప్పుడు నా గురించి మాట్లాడండి. ఇప్పుడు ఆ వీడియోస్ మీకు వేస్తున్న. దీని మీద పోలీసు అధికారులు, పోలీస్ వ్యవస్థ, తెలంగాణ ప్రజలు మీరు ఆలోచన చేయండని జగ్గారెడ్డి అన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ వద్ద అభ్యర్థులకు, మీడియాకు పాసులు జారీ చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కమిషనర్లు కోరారు.

# ఉపాధి కూలీలకు ఇబ్బందులు ఉండొద్దు



### న్యాల్కల్ గ్రామ సర్పంచ్ జ్యోతిలక్ష్మి ప్రవీణ్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని న్యాల్కల్ గ్రామ సర్పంచ్ జ్యోతిలక్ష్మి ప్రవీణ్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను స్వయంగా ఆమె క్షేత్రపర్యటన చేసిన పరిశీలించారు. అనంతరం కూలీల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో కూలీలకు ఉపాధి కలుగుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు తప్పని సరిగా చేయించుకొని పనులకు వెళ్లాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పనులు జరిగే చోట కూలీలకు సౌకర్యాలు ఉండేలా చూడాలని ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ విషయాన్ని గుర్తించి కూలీలకు ఇబ్బందులు లేకుండాచూడాలన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రికి విద్యాపీఠంలో 14 అడుగుల జలలింగం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్..**

సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా 14 అడుగుల జల లింగాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుండి తీసుకువచ్చిన1008 నది తీర్థాలను కలిపి జల లింగం రూపంలో ఆవిష్కరించబోతున్నామన్నారు. 15వ తేదీన ఉదయం ఆరు గంటల నుంచి 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు ఆశ్రమానికి వచ్చిన ప్రతిభక్తుడు జల లింగానికి అభిషేకం చేసే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఏడు రోజుల పాటు భక్తులు జల లింగాన్ని దర్శించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో 48 వేల కిలోమీటర్లు తిరిగి 1008 నదుల నుంచి నీటిని సేకరించినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జల లింగాన్ని దర్శించుకోవాలని చెప్పారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి కి ఒక్కోరకమైన శివలింగాన్ని తయారు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్ పాల్గొన్నారు.

# గీతంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు ఈనెల 18, 20 తేదీలలో రెండు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనుంది. సాంకేతిక నైపుణ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, స్కాలర్ల పరిశోధనా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ (ఏఐ & డీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18న 'అనిశ్చితిలో డేటా-ఆధారిత నిర్ణయం తీసుకోవడం' అనే అంశంపై డాక్టర్ బిస్మార్క్ సింగ్ ఆతిథ్య ఉపన్యాసం చేయనున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల విశ్లేషణాత్మక, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా, మధ్యాహ్నం అధ్యాపకులు, పరిశోధనా స్కాలర్ల కోసం పరిశోధనపై చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నామని, వీటిని డాక్టర్ చంద్రశేఖర్ ఉద్దగిరి సమన్వయం చేస్తారని వెల్లడించారు. తన విద్యా కార్యక్రమాలను మరింత విస్తరిస్తూ, గీతం ఫిబ్రవరి 20, 21 తేదీలలో 'క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం' అనే అంశంపై రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క వివిధ దశలలో డీవోఈ, గణాంక సాధనాల వినియోగంపై ఈ కార్యక్రమం దృష్టి పెడుతుందన్నారు. విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన పరస్పర చర్య, జ్ఞాన మార్పిడి కోసం ఒక క్రియాశీలక వేదికను అందించడం ఈ కార్యక్రమ లక్ష్యమని, దీనిని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా, పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను పెంపొందించడానికి, అంతర్ విభాగ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి గీతం హైదరాబాద్ తన నిబద్ధతను కొనసాగిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంగారెడ్డి సదాశిపేటలో కాంగ్రెస్ జెండా ఎగరబోతోంది

## ఎగ్జిట్ పోల్స్‌లో స్పష్టమైన ఆధిక్యం

## వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



సంగారెడ్డి, సదాశిపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందనే సంకేతాలు ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెలువడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన పనులే మున్సిపల్ ఎన్నికల్లో ఫలితాల రూపంలో ప్రతిఫలిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు తేలనున్న ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటాయని పార్టీ శ్రేణులు విశ్వసిస్తున్నాయి.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

పశువైద్య శిబిరాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని న్యాల్కల్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ గణేష్ అన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు మండల పరిధిలోని మరియంపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పశువులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నివారణకు ముందస్తుగా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు. నేటి దూడలే రేపటి పాడి పశువులేనని, అందుకే దూడల పోషణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ శిబిరంలో 80 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, 8 పశువులకు గర్భస్థ పరీక్షలు, 3 పశువులకు గర్భాదారం టీకాలు, 10 పశువులకు సాధారణ చికిత్సలు, 30 దూడలకు నట్టల నివారణ మందులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హెచ్ నాగేశ్వరి కాశీనాథ్. గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి, ఎల్ ఎస్ ఏ వి రమేష్, విఏ శ్రీనివాస్, గోపాల మిత్రులు జనార్దన్ రెడ్డి, చంద్రయ్య, ధన్‌రాజ్, హుసేని, పాడి రైతులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్తంగా సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



**పుల్కల్ మేజర్ న్యూస్;**

ఉమ్మడి మండల పరిధిలోని బొమ్మారెడ్డి గూడెంలో బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవుదినంగా ప్రకటించాలని గురువారం నాడు చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెంలో, గిరిజన ఆశ్రమం పాఠశాల లో పోస్ట్ కార్డుల ద్వారా భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి 500 వందల పోస్ట్ కార్డుల ద్వారా ఉత్తరాలు రాసారు దేశంలో 29 రాష్టాలలో బంజారా గిరిజనులు ఒకే భాష ఒకే వేషం సాంస్కృతి సాంప్రదాయంతో కలిగి ఉంటారు కావున సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించలన్నారు ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు,రాజు, పూన్య నాయక్, శ్రీనివాస్, రాములు, శివరాం సంతోష్, ఆనంద్, అబిలాష్, లోకేష్, రామావతర్, బద్రీనాథ్, మోహన్,బాబ్యు, రవీందర్, లు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ

ఈరోజు చౌటుకూరు మండలంలోని పోసన్పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌటకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ గారు, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి గారు, సి డి సి చైర్మన్ సుభాష్ రెడ్డి గారు, చౌట్కూర్ ఎంపీడీవో శంకర్ గారు, పోసంపల్లి గ్రామ సెక్రెటరీ గారు, మండల నాయకులు ఈశ్వర్ గౌడ్ గారు, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ గారు, చక్రియాల సర్పంచ్ అనసూయ రాజశేఖర్ గారు, వెంకట కిష్టాపూర్ సర్పంచ్ గణేష్ గారు సరాపల్లి సర్పంచ్ గారు, పోచంపల్లి గ్రామ సర్పంచ్ రేణుక గారు ఉప సర్పంచ్ రమేష్ గారు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ గారు, వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటా

## అంత్యక్రియలకు 10వేల ఆర్థిక సహాయం అందజేత పట్లోళ్ల శ్రీనివాస్

**అందోల్ మేజర్ న్యూస్ :**

రామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటానని 16 వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన పట్లోళ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణానికి చెందిన చాకలి రామకృష్ణ అకస్మాత్తుగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న శ్రీనివాస్ వారి కుటుంబానికి పరామర్శించి, అంత్యక్రియల కోసం 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని బరోసా ఇచ్చారు.

# పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి భూమిపూజ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని మహబత్ పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆర్.క్రిష్ణ ఆధ్వర్యంలో ఏఈ దేవయ్య,గ్రామ సర్పంచ్ లక్ష్మణ్,ఉప సర్పంచ్ విజయ్ కుమార్ చేతులమీదుగా పూజాకార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి అనిత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..



## బడి పిల్లలే బడిపంతుళ్ళు అయిన వేళ..

**దుబ్బాక మేజర్ న్యూస్....**

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలోని గురువారం రోజున ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కటి బోధన చేశారు. డిఈఓ గా కావ్య, ఎంఈఓ గా ఆదిత్ ప్రధానోపాధ్యాయులుగా తేజస్వి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గా మైత్రి, సిఆర్పి గా చరణ్, ఉపాధ్యాయులుగా నఫీసా, రాము, జస్వంత్, దినేశ్వర్,భాను, నిఖిల్, పిఈటీ గా నితీష్ వ్యవహరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన గ్రామ సర్పంచ్ బాల మల్లేశం గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులు చిన్నతనం నుండి కష్టపడి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు అభినందనలు ప్రోత్సాహక బహుమతులు గా గోడ గడియా రములను అందజేశారు. పాఠశాలకు అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు పెద్ది కుమార్ ఉపాధ్యాయ బృందం సర్పంచ్ బలమల్లేశం గౌడ్, ఉపసర్పంచ్ కనకరాజు వార్డు సభ్యుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెద్ది కుమార్ ఏఏపీసి చైర్మన్ బాలమణి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి కవిత, రేణుమానస, ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ భార్గవి,సిబ్బంది నర్సింలు, రజిత, చంద్రయ్య,విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే రోడ్డు బ్రిడ్జ్ ఇరువైపులా లైటింగ్ ఏర్పాటు చేయాలి

**పుల్కల్ మేజర్ న్యూస్;**



ఉమ్మడి మండల చౌటకూర్ గ్రామ నేషనల్ హైవే రోడ్ బ్రిడ్జ్ పైన రెండు వైపుల లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ గజ్వేల్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది బ్రిడ్జి దగ్గర లైటింగ్ లేకపోవడం వల్ల వాహనదారులకు ఇబ్బంది అవుతుంది కాబట్టి లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ క్రిష్ణ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామ గౌడ్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి. వార్డు మెంబర్లు జైపాల్ రెడ్డి. కొజ్జా లక్షమయ్య. ఎల్లేష్. గంగారాం బాలరాజు. మల్లేష్. అభిలాష్ డప్పు అశోక్. చక్రపాణి కరోబర్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొమ్మూరి.

**చేర్యాల మేజర్ న్యూస్ .....**



చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు . పేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు .కడవేరుగు గ్రామంలో ౹ాణ అస్రాఫ్ బాబా 5వ వార్డు మెంబర్ మొదటి ఇల్లు ముఖ్యఅతిథిగా జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి వచ్చి రిబ్బన్ కట్ చేసి నూతన గృహశీలోకి అడుగుపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గ్రామశాఖ అధ్యక్షులు బాగోతం బాలచంద్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆగం రెడ్డి భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం మండల నాయకులు రంగు శంకర్, ఆరుట్ల వినిత్, దొంగల లింగారెడ్డి ,వార్డు మెంబర్లు రాగుల వెంకటేశం,పోగుల శీను, పిల్లి శ్రీను, కొమినేని నరేందర్ గజరాజు రాకేష్ గజరాజు, సురేందర్ ,కొమ్ముల బాలనర్స్ జంగ మల్లయ్య, ఎండి షఫీ, కాజా, బుస్స శ్రీనివాస్., ఇప్పల శ్రీను ,గదరాజు ప్రసాద్,, గజ్జల భాస్కర్ రెడ్డి ,సయ్యద్ నౌషాద్, శ్రీధర్ గదరాజు అరుణ్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .రి

# ఘనంగా ముగిసిన ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ బసవలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో చివరి రోజు గురువారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బసవ లింగేశ్వర స్వామి , లక్ష్మీ నరసింహ స్వాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయడం పై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చంద్రారెడ్డిని స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కొత్వాల్ హరిక్రిష్ణ రెడ్డి, నాయకులు రాజగోపాల్, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, స్థానికులు కటారం శ్రీను, సత్తయ్య, పెంట రెడ్డి, శ్రీనివాస్, రాజు, కళ్యాణ్, ఆలయ కమిటీ సభ్యులు, కాటారం చంద్రశేఖర్, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కార్మికుల వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలి

## విద్యుత్ సవరణ చట్టం 2025, వి బి జి రామ్ జి చట్టం ఉపసంహరించుకోవాలి..

**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మండలపరిధిలోని అబ్బిపూర్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు సి ఐ టి యు ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా సి ఐ టి యు దుబ్బాక టౌన్ కన్వీనర్ కె.భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం-2025, విబి జి-రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ ఐ సి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని కట్టు బానిసలుగా చేసి పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్లకు మేలు చేస్తుందని విమర్శించారు.అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తెచ్చిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి విబి జి-రామ్ జీ స్కీమ్ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందనని విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన సవరణ చట్టం ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి లాంటి మరిన్ని వినాశకరమైన చట్టాలను బిల్లులను తీసుకొచ్చి శ్రమజీవులపై దాడి చేస్తుందని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న శ్రామిక వర్గాలను మోసం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ల అమలుతో 40 కోట్ల సంఘటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికిపొయ్యేలా కార్పొరేట్లు లాభాలు ప్రోగేసుకోడానికి మార్గం సుగమం చేసిందని కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నియంతృత్వ దౌర్జన్య పూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని మార్చి వేసిందనీ ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అనివిమర్శించారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్డీ సిఫారసులను కూడా విస్మరించిందన్నారు.బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం- 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మికుల హక్కుగా పొందారు. కానీ ఈ లేబర్ కోడ్లతో కార్మికులు సంఘం పెట్టే హక్కు సంఘటితమయ్యే హక్కు నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కుపాదం మోపారని భద్రత పట్ల యాజమాన్యాలకున్న అన్ని బాధ్యతలను తొలగించారని హైర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి పర్మినెంట్ ఉద్యోగాలకు మంగళం పాడారని కోర్ యాక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకోవడం చట్టపరం చేయడం దుర్మార్గం అన్నారు ఈ కార్యక్రమంలో బాలరాజ్ పటేల్ ఎల్లయ్య రవి, నర్సింలు నాగరాణి మంజుల భాగ్యలక్ష్మి మణెమ్మ సంతోషి శారద పద్మ సుమలత ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ తహసీదార్ కు వినతి పత్రం అందజేసినారు.



# విజేత దినపత్రిక క్యాలెండర్ ను అవిష్కరించిన బీజేపీ నాయకులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో గురువారం నాడు మాజీ ఎంపీపీ,బీజేపీ నాయకులు సిర్గపురం మొగులప్ప,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సందీప్ గౌడ్,బీజేపీ రాయికోడ్ మండలాధ్యక్షుడు కోడూరి నాగరాజ్,ఉపాధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బి.నర్సింలు, బీజేవైఎం మండలాధ్యక్షుడు శ్రీకాంత్ చేతులమీదుగా గురువారం విజేత దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, మోహన్,నాగరాజ్,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ 2026 సంవత్సర క్యాలెండర్‌ను నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి మరియు సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..చట్టాలపై అవగాహనతో సమాజంలో శాంతి, భద్రతలు నెలకొంటాయని అన్నారు. ప్రజలు తమ హక్కులతో పాటు తమ బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు.సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, గౌరవం, న్యాయం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మానవ హక్కులపై అవగాహన పెంచేందుకు ఇలాంటి క్యాలెండర్‌లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ డిగ్గే బాబు మాట్లాడుతూ ..గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మానవ హక్కుల పరిరక్షణ కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఎక్కడైనా అన్యాయం జరిగినా బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం, నాగల్గిద్దా ఎస్సై రామకృష్ణ సంస్థ రాష్ట్రం కార్యదర్శి దత్తు రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.ఓంప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ ఖైసర్, బాద్యులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం పెట్టడం లేదని రోడ్డుపై ప్లేట్లు పడేసి విద్యార్థుల ధర్నా



**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థులు గురువారం రోడ్డుపై బైఠాయించి నిరాసన తెలిపారు విద్యార్థులకు మూడు పూటల అన్నం నీళ్ల చారు మాత్రమే పెడుతున్నారని మెనూ ప్రకారం అసలు పెట్టడం లేదని ఉడికి ఉడకని అన్నంతో మా ఆరోగ్యాలు పాడవుతున్నాయని విద్యార్థుల ఆవేదన ప్రిన్సిపల్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోయిన విద్యార్థులు విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

## వట్టిపల్లి మండల కేంద్రంలో, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె



**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ, సమ్మె నిర్వహించినారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లురద్దు చేయాలని, ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన మార్పులు, రెండు పూటల ఫోటో తొలగించాలని ,12: 00,గం,, పని చేయించుకోవడం సరికాదని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల భద్రత, ఉద్యోగ హామీ, హక్కుల పరిరక్షణ కోసం, ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ ,యాదగిరి, ఎర్రోళ్ల మహేష్, బి జనార్దన్, కార్మికులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి పాఠశాలలో మాక్ పార్లమెంట్

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్. .**

విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్యం పై అవగాహన అవసరమని కుకునూరుపల్లి ఎంఇఓ బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు.కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు.పిఎంశ్రీ పాఠశాల కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు పార్లమెంట్ నిర్వహణ ఎలా ఉంటుందో చూపించారు.స్పీకర్గా హరిప్రియ వ్యవహరించారు. అలాగే పిఎంగా,ప్రతిపక్ష నేతగా ఎంపీలుగా విద్యార్థులు వ్యవహరించారు. పలు సమస్యలను స్పీకర్ కు వివరిస్తున్నట్టుగా వ్యవహరించారు.ఎంఇఓ సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి రాజయ్య , సాజిత్ పాఠశాల ఉపాధ్యాయులు కొండి మల్లారెడ్డి,సత్యనారాయణ రెడ్డి,హేమలత పర్యవేక్షించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను తెలిపారు. చక్కగా నిర్వహించిన విద్యార్థులను ఈ సందర్భంగా ఉపాధ్యా యులు అభినందించారు.






## ఎస్ జి టి యు జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

ఎస్ జి టి యు సంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను గురువారం నాడు జిల్లా విద్యాధికారి శ్వెంకటేశ్వర్లు గారి చేతుల మీదుగా కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో అధికారులు డి సి ఈ బి కార్యదర్శి లింబాజి గారు మరియు జిల్లా సైన్స్ కేంద్రం అధికారి సిద్దా రెడ్డి ,జహీరాబాద్ మండల విద్యాధికారి మానయ్య గార్లు మరియు ా+ుఖ జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య , రాష్ట్ర కార్యదర్శి అమృత్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు అరికెల నళిని, జిల్లా నాయకులు వసంత్, వీణ యూసుఫ్, శివ కుమార్ , నారాయణ ,స్వర్ణలత , మహేశ్వరి , గురునాథ్, నారాయణ, వివిధ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శివ శేఖర్, వీణ షెకీల్, సుకుమార్ , విశ్వనాథ్ , దయాకర్ , రాజేంద్ర ప్రసాద్ , కాశీనాథ్ , పాండు, విజయ్, ప్రశాంత్ ,రాధే శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబీకులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక మేజర్ న్యూస్...**




నియోజక వర్గంలోని అక్బర్ పేట భుంపల్లి మండల పరిధిలోని తాళ్ళపల్లి గ్రామములో ఇటీవలే అకస్మాత్తు గా మరణించిన తాళ్లపల్లి గ్రామ వాస్తవ్యులు బొమ్మరపు కుమార్ కుటుంబీకులను పరమర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య.అనంతరం అతని మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిం చారు.అతని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భం లో చైర్మన్ వెంకటయ్య తో పాటు గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ ఉపసర్పంచ్ పాతూరి నవీన్ టేకులపల్లి జైపాల్ రెడ్డి తిరుపతి నర్సింలు శ్రీనివాస్ స్వామి పర్షయ్య తదితరులు ఉన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి సీఐటీయూ ధర్నా

**సిఐటియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ల రవి**

**కొండాపూర్ మేజర్ న్యూస్**



నూతనంగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరించేవని ఆరోపిస్తూ ఈరోజు క్రౌన్ బీర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఎర్రోళ్ల రవి మాట్లాడుతూ, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల భద్రత, ఉద్యోగ హామీ, హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# విజయవంతం అయిన జాతీయ సమ్మె..



**చేర్యాల/మేజర్ న్యూస్ ..........**

4 లేబర్ కోడ్స్,జిబిజి రామ్ జి చట్టం, విత్తన చట్టం రద్దు చేయాలని,8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఈరోజు దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె చేర్యాల లో విజయవంతం అయ్యిందని జుఖఖ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన 4లేబర్ కోడ్స్ రద్దు చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కొనసాగించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ జిబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికుల, ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జూవీ చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ , చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ కార్మికులకు మద్దతు గా సమ్మె లో పాల్గొని మాట్లాడారు,ఈ సమ్మె లో మధ్యాహ్న భోజన కార్మికులు ఓర్గల్ వేంకటవ్వ, తాడురి సౌభాగ్య లక్ష్మీ,కోలిపాకయాదవ్వ,పోలోజు పద్మ, తాడురి నర్సింలు, రజిత పద్మ,గ్రామ పంచాయతీ వర్కర్స్ బాల్ నర్సయ్య, బిక్షపతి, లింగయ్య, అంగన్వాడీ నాయకులు వర్కర్స్ హెల్పర్స్ సుజాత ,రాజేశ్వరి, వెంకట లక్ష్మీ, చంద్రకళ,×ఖూ ఞూూ చంద్రం,మంతపూరి జ్యోతి,మల్లీశ్వరి,యాదమ్మ, కిసరి కవిత, బండకింది శ్రీలత, లక్ష్మీ, తేజ,పర్శ రాములు,పద్మ, నర్సింలు,లత, సుకన్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ కె ఎస్ కె జట్టు సెమీఫైనలు సెలెక్ట్




**మర్కుక్ మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కేసీఆర్ కప్ క్రికెట్ పోటీల్లో మర్కుక్ చేందిన కే ఎస్ కే (ఖూఖ) జట్టు సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో పాములపర్తి జట్టుతో తలపడ్డ కే ఎస్ కే టీమ్ సమగ్ర ప్రదర్శనతో విజయం నమోదు చేసుకుంది. మ్యాచ్‌లో మెరుగైన ఆటతీరుతో బొద్దుల ప్రవీణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. ఉపసర్పంచ్ సాయిని మహేష్ చేతుల మీదుగా ఆయనకు పురస్కారం అందజేశారు. టోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంతోష్ రెడ్డి,ప్రవీణ్ చారి, సతీష్ గౌడ్, బాబు, సంతోష్, ప్రవీణ్, నరేష్, రమేష్, భాస్కర్, సంతోష్ క్రీడాభిమానులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# వీరభద్ర స్వామి కళ్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ఈనెల 14న నిర్వహిస్తున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ కలిసి ఆలయ కమిటీ నిర్వాహకులు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 14 శనివారం రోజున ఉదయం 11:30 గంటలకు వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కల్యాణోత్సవానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కల్యాణోత్సవానికి గ్రామస్తులు ప్రజాప్రతి నిధులకు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాపాక కరుణాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు, ఉప సర్పంచ్ బెడద శివకుమార్, మాజీ సర్పంచ్ లు పుట్ట రజిత వెంకటరమణారెడ్డి, జీడి కంటి సుదర్శన్, దండు సోమక్క సోమయ్య, మాజీ ఎంపిటిసి సలేంద్రి యాదగిరి, గ్రామస్తులు మరాటి చందు, సిద్దిరాజు, మట్ట శరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో తెగిపోయి వేలాడుతున్న విద్యుత్ తీగలు

**చేర్యాల మేజర్ న్యూస్**



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలోని తోకల గట్టుమల్లయ్య, తోకల కొము రయ్య, దొండకాయల కిష్టయ్య, అబ్బు ప్రభాకర్, మండేపల్లి సారయ్య లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాల దగ్గర చేతికందేలా విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదానికి నిలయంగా మారాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాటు వేస్తుంటే తీగలు తెగి పడడంతో రైతులు, కూలీల మీద పడే ప్రమాదం నుంచి తప్పించుకున్నామన్నారు. మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాల నుండి కాపాడాలని విద్యుత్ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలో స్తంభం వేసి ప్రమాదం నుండి కాపాడాలని వేడుకున్నారు.

# తునికి శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానశీలో వివిధ వ్యాపార సముదాయాలు బహిరంగ వేలంపాట



## వేలం పాట ఆదాయం 52 లక్షల 80 వేలు

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

ఒకౌడిపల్లి మండంలోనీ ప్రసిద్దిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానానికి సంబంధించిన వివిధ వ్యాపార సముదాయాల బహిరంగ వేలం పాట మార్చ్ 2026 – ఫిబ్రవరి2027 సంవత్సరానికి గానూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహనాధికారి వి రంగారావు ఆధ్వర్యంలో గురువారం నాడు ఆలయ సన్నిధిలో నిర్వహించారు. ఇందులో భాగంగా కొబ్బరికాయల టెండర్ 18 లక్షల 35 వేలు తునికి గ్రామానికి చెందిన తాళ్ల వెంకటరెడ్డి, దక్కించుకోగా, ఓడి బియ్యం, అమ్మవారి చీరలు వేలం పాటను 8 లక్షల 5 వేలు తునికి గ్రామానికి చెందిన రామ్ కిషోర్ రెడ్డి దక్కించుకున్నాడు. ఆలయ ప్రాంగణంలోని మడిగలు (షెటర్స్ ) వేలం పాటలో ఒకటవ షేట్టర్ ను తునికి గ్రామానికి చెందిన చెల్లా ప్రశాంత్ 3 లక్షల 5 వేలకు దాక్కించుకున్నాడు. 2 వ షేటర్ 3 లక్షల 15 వేలకు గ్రామానికి చెందిన మల్లేశం దక్కించుకున్నాడు. మూడవ షట్టర్ 3 లక్షల 80 వేలకు తునికి గ్రామానికి చెందిన మధుసూదన్ గౌడ్, అలాగే నాలుగవ షటర్ (డబ్బా) 2 లక్షల 35 వేల రూపాయలకు తునికి గ్రామానికి చెందిన భిక్షపతి దక్కించుకున్నారు. టెంట్ హౌస్ వేలంపాటను 13 లక్షల 60 వేలకు తునికి గ్రామానికి చెందిన మాణిక్య రెడ్డి దక్కించుకున్నాడు, వెహికల్ పార్కింగ్ వేలం పాటలో 45 వేలకు తునికి గ్రామానికి చెందిన మధు దక్కించుకున్నాడు. ఈ ఆదాయాన్ని బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సాయ గౌడ్. చల్ల మల్లేశం, మాజీ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు. శ్రీనివాస్ పద్మ బాల్రాజ్ రెడ్డి , పర్వతాలు, వడ్ల ప్రభాకర్ చారి, మాజీ ఉప సర్పంచ్లులు కొండల్ రెడ్డి, కుంద్దలి శేఖర్. నాయకులు మాణిక్య రెడ్డి , మాజీ సర్పంచ్ సాయిలు, మహేందర్ రెడ్డి మధు గౌడ్ ,ప్రవీణ్ గౌడ్, వీరేశం గౌడ్, గ్రామ ప్రముఖులు టెండర్ పటాదారులు తదితరులు పాల్గన్నారు.



# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని నిరసన.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం హమాలి, అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ కార్మికులతో పాటు వివిధ రంగాల కార్మికులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని తాసిల్దార్ ఏజీ రహీం కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎండి షఫీ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికుల జీవితాలతో ఆటలాడుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు శాపంగా మారిందని తెలిపారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులను ఏకం చేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిట్టల నరేష్, బేజాడి మల్లారెడ్డి, నారదాసు కనకయ్య, వేల్పుల విజయ్ కుమార్, మహేందర్, గడిపే సరోజన, మౌనిక, దుర్గలత, విష్ణు, తిరుపతి, వివిధ శాఖల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కనుల పండువగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుక

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు





వనస్థలిపరం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకను సింఫానీ ( స్వర సమ్మేళనం ) పేరిట సికింద్రాబాద్ హరిహర కళాభవన్ నందు కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్స్ కె. శ్రీ కాంత్‌రెడ్డి, కె. రూపారెడ్డి, కె.కౌశిక్‌రెడ్డి, బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఈపోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యతో పాటు, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మ విశ్వాసం, సృజనాత్మకత, సామాజిక బాధ్యత, తదితర విలువలతో కూడిన విద్యను తమ విద్యా సంస్థలు విధ్యార్థులకు అందిస్తాయన్నారు. దీనికి తల్లిదండ్రులు కూడా తమ పూర్తి సహకారం అందించాలని అపుడే బాలల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధ్యార్థులు ప్రదర్శించిన అనేక సాంస్కృతిక నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రాంతీయ కార్యాలయ బృందం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విధ్యార్థినీ, విధ్యార్థులు వారి తల్లిదండ్రులు, బంధువులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకుల కరతాళ ధ్వనుల తో పాఠశాల వార్షికోత్సవ వేడుక సంబరాలు అంబరాన్నంటాయి.

# సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి : కాలనీ అధ్యక్షుడు సుబ్బారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటి రోడ్ నంబర్ 4, 6లో కొన సాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాలనీ అధ్యక్షుడు సుబ్బారావు పరిశీ లించారు. ఈ సంద ర్భంగా పనుల నాణ్య తా ప్రమాణాలను ఆయన సమీక్షించారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ, సీసీ రోడ్లు పూర్తయిన అనంతరం డ్రైనేజ్ పైప్ లైన్ లకు అనుమతులు లభించకపోవచ్చని తెలిపారు. అందువల్ల ప్లాట్ హోల్డర్లు, భవన యజమానులు ముందుగానే డ్రైనేజ్ పైప్‌లైన్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# దాసాంజనేయ స్వామి దేవాలయం 9వ వార్షికోత్సవం ఘనంగా





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కొత్తపేట్ డివిజన్ పరిధి లోని నాగేశ్వర నగర్ కాలనీ, రోడ్ నెంబర్ 6లో ఉన్న దాసాంజనేయ స్వామి దేవాలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహిం చబడ్డాయి. భక్తుల సందడి మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారం భమైన కార్యక్రమాలు సాయంత్రం వరకు భక్తి గీతాల మధ్య కొనసా గాయి.వేడుకలలో భాగం గా సుదర్శన హోమం, మన్యుసూక్త హోమం నిర్వహించగా, అనంతరం విశేష అభిషేకాలు, శిఖరాభిషేకం వైభవంగా జరిగాయి. రెండో రోజు ఘనంగా అన్నదాన కార్యక్రమం చేపట్టి వందలాది మంది భక్తులకు ప్రసాద విందు అందించారు. సాయంత్రం కాలనీ పురవీధుల్లో స్వామివారి పల్లకి ఊరేగింపు నిర్వహించగా భక్తులు భక్తి నినాదాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఆలయ వార్షికోత్సవాలను ఇదే విధంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించడం తమకు ఆనందకరమని పేర్కొన్నారు. కాలనీ వాసులంతా ఐక్యమత్యంతో వేడుకల్లో పాల్గొనడం విశేషమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంకతి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు జుట్టుకొండ సతీష్, కార్యదర్శి గారెపల్లి రమేష్, కోశాధికారి పుట్ట రవీందర్ రెడ్డి, ఆలయ అర్చకులు శ్రీనికేతాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు, మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. దాసాంజనేయ స్వామి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# ఘనంగా మల్‌రెడ్డి రాంరెడ్డి జన్మదిన వేడుకలు

- పేదలకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ
- సమాజ సేవ ప్రతి ఒక్కరి ధర్మం : మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃరాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం చైతన్యపురిలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తె లిపారు. రైల్వే అడ్వైజరీ కమిటి సభ్యులు కెవి రమేష్ రాజు ఆధ్వర్యంలో పేదలకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంతో అనుసంధానం చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటి చెప్పారు. సమాజ సేవ ప్రతి ఒక్కరి ధర్మం అని ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తమ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

## కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో

# సైబరాబాద్ కమిషనరేట్ స్థాపన దినోత్సవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ స్థాపన దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం తిమ్మప్ప మాట్లాడుతూ, "క్రమశిక్షణ, నిష్పక్షపాతత్వం ప్రజల నమ్మకమే పోలీస్ శాఖ బలం" అని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ప్రతి పోలీస్ అధికారి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సత్యనారాయణ, ఫిలిప్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్:వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ తరఫున టికెట్ ఇచ్చి కార్పొరేటర్‌గా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిం చినందుకు మాధవరం రోజా దేవి రంగారావు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి శాసనసభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాధవరం కృష్ణారావు ఆమెతో పాటు ఉన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన రోజా దేవి రంగారావు, గత ఐదు సంవత్సరాల కాలంలో డివిజన్ అభివృద్ధికి తోడ్పడిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో నిబద్ధతతో కొనసాగుతానని పేర్కొన్నారు.

# కేపీహెచ్‌బి కాలనీలో ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపీహెచ్బీ కాలనీ 5వ ఫేస్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, జనసైనికులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రేమ కుమార్‌ను జనసైనికులు, వీర మహిళలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీవాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగా, పరోక్షంగా మరియు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



నియోజక వర్గంలోని అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరం పల్లిలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య సొంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్స్ గురువారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ.కష్టపడి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పాఠశాలలోని వంటశాల దాల్మెట్రీ లను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా అధికారులకు. పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంబంధిత అధికారులను కోరారు.అనంతరం చైర్మన్ వెంకటయ్య ను పాఠశాల ఉపాధ్యాయులు విద్యర్థులు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సన్మానం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరై విద్యార్థులతో ఉపాధ్యాయులతో ఉపాధ్యాయ దినోత్సవం పట్ల చర్చించి విద్యార్థులను అభినందించారు.అనంతరం బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించి విద్యార్థులకు విద్య నాణ్యత గల భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు గ్రామ సర్పంచ్ రజిత దశరథ్ కుమార్ ఉపసర్పంచ్ రఫీ వార్డ్ సభ్యులు కర్ణాకర్ లావణ్య సతీష్ సుధాకర్ లక్ష్మి భాస్కర్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బాలకిషన్ ప్రధానోపాధ్యాయులు జాన్ కుమార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలి

## విద్యుత్ సవరణ చట్టం 2025, వి బి జి రామ్ జి చట్టం ఉపసంహరించుకోవాలి..




**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మండలపరిధిలోని అబ్బిపూర్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు సి ఐ టి యు ఆధ్వ ర్యంలో నిరసన నిర్వహించారు.ఈ సంద ర్భంగా సి ఐ టి యు దుబ్బాక టౌన్ కన్వీనర్ కె.భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం-2025, విబి జి-రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ ఐ సి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమా దకర నిర్ణయాలను ఉపసం హరించూ సుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని కట్టు బానిసలుగా చేసి పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్లకు మేలు చేస్తుందని విమర్శించారు.అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తెచ్చిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి విబి జి-రామ్ జీ స్కీమ్ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందనని విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన సవరణ చట్టం ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి లాంటి మరిన్ని వినాశకరమైన చట్టాలను బిల్లులను తీసుకొచ్చి శ్రమజీవులపై దాడి చేస్తుందని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న శ్రామిక వర్గాలను మోసం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ల అమలుతో 40 కోట్ల సంఘటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికిపొయ్యేలా కార్పొరేట్లు లాభాలు ప్రోగేసుకోడానికి మార్గం సుగమం చేసిందని కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నియంతృత్వ దౌర్జన్య పూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని మార్పి వేసిందనీ ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అనివిమర్శించారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్వో సిఫారసులను కూడా విస్మరించి ఒదన్నారు. బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం- 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మికుల హక్కుగా పొందారు. కానీ ఈ లేబర్ కోడ్లతో కార్మికులు సంఘం పెట్టే హక్కు సంఘటితమయ్యే హక్కు నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కుపాదం మోపారని భద్రత పట్ల యాజమాన్యాలకున్న అన్ని బాధ్యతలను తొలగించారని హైర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి పర్మినెంట్ ఉద్యోగాలకు మంగళం పాడారని కోర్ యాక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకోవడం చట్టపరం చేయడం దుర్మార్గం అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్లయ్య రవి, నర్సింలు నాగరాణి మంజుల భాగ్యలక్ష్మి మణెమ్మ సంతోషి శారద పద్మ సుమలత ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి.....




**మద్దూర్/మేజర్ న్యూస్....**

గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మద్దూరు మండలంలోని వల్లం పట్ల గ్రామ సర్పంచ్ కర్నే సునీత అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సునీత అధ్యక్షతనగా గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకురావడంతో అధికారులు సమస్యలను గుర్తించి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అంతకుముందు గ్రామానికి మంజూరైన మహిళా సంఘాల భవన నిర్మాణం కోసం తోపాటు పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఏఈ లక్ష్మి, జిపిఓ సమ్మయ్య, అగ్రికల్చర్ ఏఈఓ కల్పన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమారాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ దేవేందర్, పాఠశాల చైర్మన్ లావణ్య, ఉప సర్పంచ్ మాచర్ల రఘు, వార్డు సభ్యులు ఏఎన్ఎం ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘం వివో లు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ హుండీ లెక్కింపు



**సూర్య మేజర్ న్యూస్ కొమురవెల్లి:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారము రోజున శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి 21 రోజుల హుండీ ఆదాయం ఈ క్రింది విధంగా సమకూరినదినగదు 90,42,186/-రూపాయలు మిశ్రమ బంగారం 47 గ్రా మిశ్రమ వెండి 005 కిలోలు హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సమితి సేవ సభ్యులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ టి వెంకటేష్ , శ్రీమతి పి విజయలక్ష్మి ఇన్స్పెక్టర్ , దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ ,సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్ , ఆర్ సుదర్శన్ , ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఉత్సవ కమిటీ సభ్యులు గంగం నర్సింహ రెడ్డి , సార్ల లింగం , బొచ్చు ఎల్లయ్య , ఏ మల్లేశం ,వంగిరి వరలక్ష్మి నాగరాజు ,పర్యవేక్షకులు చంద్రశేఖర్ మరియు ఆలయ అర్చకులు , సిబ్బంది ,పోలీస్ సిబ్బంది , స్వర్ణకారుడు నర్సింహాచారి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు 22 లోగా దరఖాస్తు చేసుకోవాలి

## -టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

సిద్దిపేట లోని టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 22 వరకు గడువును పొడిగించినట్లు టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ, బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో tsstudyc-ercle. co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న స్థానిక ప్రతిభ డిగ్రీ కాలేజ్ లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. మెరిట్ ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.